ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.11.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జార్ఖండ్ ప్రజలను మోసం చేసిందని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ఆరోపించారు.

2. కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల తేదీని మారుస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

3. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లా, సల్ట్ ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 36 మంది మరణించగా, 19 మంది గాయపడ్డారు.

4. రేపు అమెరికా 47వ అధ్యక్ష పదవికి ఎన్నిక జరు గుతుంది. పోలింగ్ - భారత కాలమానం ప్రకారం రేపు సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి 7 గంటల 30 నిమిషాల మధ్య ప్రారంభమవుతుంది.

**PM - JHARKHAND**

హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జార్ఖండ్ ప్రజలను మోసం చేసిందని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ఆరోపించారు. ఈరోజు గర్వాలోని చేత్నా మైదాన్‌లో జరిగిన ఎన్నికల సభలో మోదీ ప్రసంగిస్తూ... జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీలు తప్పుడు వాగ్దానాలు చేశాయన్నారు. జార్ఖండ్ భద్రత , సుస్థిరత, శ్రేయస్సు హామీతో భారతీయ జనతా పార్టీ ఎన్నికల బరిలోకి దిగిందని ప్రధాన మంత్రి అన్నారు. చైబాసాలోని విజయ్ సంకల్ప్ సభను ఉద్దేశించి , మోదీ మాట్లాడుతూ ... కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలకు

అధికారం కల్పించిందని అన్నారు. జార్ఖండ్‌లో జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మద్దతు ఇస్తోందని మోదీ విమర్శించారు. జార్ఖండ్‌లో బుజ్జగింపు రాజకీయాలు తారాస్థాయికి చేరుకున్నాయని , ఇది ఇలాగే కొనసాగితే గిరిజన సమాజానికి, దేశానికి ముప్పు వాటిల్లుతుందని మోదీ అన్నారు.

NSD

**KISHAN REDDY:**

తెలంగాణలో 31 వేల కోట్ల రూపాయలకు పైగా రైతు రుణమాఫీని అమలు చేశామని చె బుతూ మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను తప్పుదోవ పట్టిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది తప్పుడు ప్రచారమని , వాస్తవంగా ఇప్పటి వరకు 17 వేల కోట్లకు పైగానే మాఫీ చేశారన్నారు. హైదరాబాద్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... 38 లక్షల మంది రైతులకు గాను 22 లక్షల మందికి మాత్రమే లబ్ధి చేకూరిందని అన్నారు. మహారాష్ట్ర , జార్ఖండ్‌లలో కాంగ్రెస్ , ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తి విచారణకు అనుమతించి రాష్ట్ర ప్రభుత్వం తన నిబద్ధతను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత రవాణా తప్ప ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదని ఆరోపించారు.

MSL

**ECI-BYPOLLS DATE**

కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల తేదీని మారుస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈనెల 13వ తేదిన కాకుండా 20వ తేదిన పోలింగ్ జరు గుతుంది. 14 నియోజకవర్గాలలో - కేరళలోని పాలక్కాడ్ , డేరా బాబా నానక్ , చబ్బేవాల్, గిద్దర్‌బాహ్, పంజాబ్‌లోని బర్నాలా , ఉత్తరప్రదేశ్‌లోని మీరాపూర్ , కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హల్, సిషామౌ, ఫుల్పూర్, కతేహరి, మజ్హవాన్ ఉన్నాయి. ఓట్ల లెక్కింపు తేదీలో మార్పేమి లేకుండా యధావిధిగా ఈనెల 23న నిర్వహిస్తారు. బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, కొన్ని సామాజిక సంస్థలతో సహా వివిధ రాజకీయ పార్టీల నుంచి కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 13న పెద్ద ఎత్తున సామాజిక ,

సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాలు జరుగుతున్నందున ఎన్నికల తేదీని మార్చాలని కోరారు.

NSD

**GeM SEEDS:**

ప్రభుత్వ ఇ మార్కెట్‌ప్లేస్ (GeM) తన పోర్టల్‌లో 170 వ్యవసాయ, ఉద్యానవన విత్తనాల రకాల పునరుద్ధరించింది. రాబోయే పంట కాలానికి రూపొందించిన దాదాపు 8 వేల విత్తన రకాలు ఇందులో ఉంటాయి. వీటి కోసం దేశ వ్యాప్తంగా కేంద్రం , రాష్ట్రా లు, PSUలు, ఇతర పాలక సంస్థల ద్వారా సేకరించవచ్చు.

**NSD**

**EVE UTTARAKHAND ACCIDENT**

ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లా , సల్ట్ ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 36 మంది మరణించ గా, 19 మంది గాయపడ్డారు . 55 మంది ప్రయాణికులతో పౌరీ లోని నైనిదండా నుంచి రామ్‌నగర్‌కు వెళ్తున్న బస్సు ఒక లోతైన లోయలో పడి పోయింది. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్, పోలీసులు, స్థానిక అధికారుల బృందాలు ఘటనా స్థలా నికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టారు. ఈ దుర్ఘటనపై ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ , ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్ , ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తుల కోసం ఎయిర్‌లిఫ్టింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరపాలని కుమావోన్ డివిజన్ కమిషనర్‌ను కూడా ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన ప్రతి కుటుంబానికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రెండేసి లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రధాన మంత్రి ప్రకటించారు. గాయపడిన వారికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున ఇస్తారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 4 లక్షల రూపాయలు , క్షతగాత్రులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు.

NSD

**PREZ-AVIATION:**

ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో భారతీయ విమానయాన రంగంలో మహిళా విజేతల బృందంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంభాషించారు. ప్రజలతో పటిష్టమైన సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే లక్ష్యంగా 'ప్రజలతో రాష్ట్రపతి' అనే ముఖాముఖి కార్యక్రమం కింద జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్ము... భారత పౌర విమానయాన రంగంలో వివిధ కార్యాచరణ , సాంకేతిక రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ విభాగంలో 15 శాతం, ఫ్లైట్ డిస్పాచర్ లలో 11 శాతం, ఏరోస్పేస్ ఇంజనీర్లలో 9 శాతం మంది మహిళలు ఉన్నారని, గత ఏడాది వాణిజ్య లైసెన్సులు పొందిన పైలట్లలో 18 శాతం మంది మహిళలేనని రాష్ట్రపతి తెలిపారు.

**NSD**

## VP-CHHATTISGARH

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఎల్లుండి బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో ఒకరోజు పర్యటనకు వెళతారు. పర్యటన సందర్భంగా, రాయ్‌పూర్‌లో జరిగే ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధన్కడ్ హాజరవుతారు.

NSD

## US PREZ POLLS

రేపు అమెరికా 47వ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. రిపబ్లికన్ అభ్యర్థి , మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌డెమొక్రాటిక్ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మధ్య అత్యున్నత పదవికి గట్టి పోటీ నెలకొంది. అమెరికాలో పోలింగ్ భారత కాలమానం ప్రకారం రేపు సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి 7 గంటల 30 నిమిషాల మధ్య ప్రారంభమవుతుంది. దేశంలోని చాలా పోలింగ్ కేంద్రాలను ఎల్లుండి అంటే బుధవారం భారత కాలమానం ప్రకారం ఉదయం 5 గంటల 30 నిమిషాల నుండి 9 గంటల 30 నిమిషాల మధ్య మూసివేస్తారు. పోలింగ్ ముగిసే సమయానికి ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి, అయితే అమెరికా తదుపరి అధ్యక్షుడు ఎవరు అనేది తెలియడానికి కొన్ని రోజులు ఆగాల్సిందే. ఈరోజు ప్రచారం చివరి రోజు కావడంతో

అధ్యక్ష అభ్యర్థులు కీలక రాష్ట్రాలైన పెన్సిల్వేనియా, మిచిగాన్‌లలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. కమలా హారిస్ - పెన్సిల్వేనియాలోని అలెన్‌టౌన్ , పిట్స్ బర్గ్, ఫిలడెల్ఫియా నగరాల్లో ర్యటిస్తుండగా, డోనాల్డ్ ట్రంప్ - పెన్సిల్వేనియా, మిచిగాన్, నార్త్ కరోలినాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్నారు. తదుపరి అమెరికా అధ్యక్షుడు కావాలనుకునే అభ్యర్థికి 538 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లలో 270 లేదా అంతకంటే ఎక్కువ ఓట్ల సంపూర్ణ మెజారిటీ రావాల్సి ఉంటుంది.

NSD

**PARAS EP-I 04.11.2024**
**PM - JHARKHAND**

Prime Minister and senior BJP leader Narendra Modi has alleged Hemant Soren led government of cheating people of the Jharkhand during five years term. Addressing election meeting at Chetna maidan in Garhwa today, Mr Modi said, the JMM, the Congress and RJD have made false promises. The Prime Minister said that Bharatiya Janata Party has entered the electoral fray with the guarantee of security, stability and prosperity of Jharkhand. Addressing Vijay Sankalp Sabhi in Chaibasa, Mr. Modi said, the Union government has empowered Adivasis across the state but Hemant Soren led government has humiliated them. The PM said, elections in Jharkhand are being conducted at a time when the entire country is moving forward with the resolve of becoming a Viksit Bharat. Prime Minister Modi criticized the JMM-led coalition in Jharkhand for allegedly supporting Bangladeshi infiltrators. Mr Modi said, appeasement politics has reached its peak in Jharkhand and if this continues, it will pose a threat to both tribal society and the country. He claimed that scams by coalition leaders have turned into an industry and corruption has eroded the state like termites.

**<>K K Lal/ Jharkhand/MAIL/1645 HRS.**

**PARAS EP-I 04.11.2024**
**EVE UTTARAKHAND ACCIDENT**

In Uttarakhand, at least 36 people were killed and 19 others injured in a tragic accident in the Sult area of Almora district this morning, when a bus plunged into a deep gorge at Kupi. The ill-fated bus was traveling from Pauri's Nainidanda to Ramnagar with 55 passengers on board. Intensive